మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 228 వెల - రూ 5:00

తెలంగాణ జాతీయ దినపత్రిక

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad






# అధికారికంగా సదర్

ఇక ప్రతియేటా సమ్మేళనాన్ని ప్రభుత్వపరంగా నిర్వహిస్తాం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన

ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణం

యాదవులకు రాజకీయంగా మరిన్ని అవకాశాలు కల్పిస్తామని భరోసా



**హైదరాబాద్, (ప్రజా మంటలు):**
యాదవ జాతి నిత్యం అభివృద్ధిని కాంక్షించేదని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మూసీ అభివృద్ధికి సైతం యాదవులు అండగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఇవాళ హైదరాబాద్‌లో ఎన్టీఆర్ స్టేడియంలో సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తాను ముఖ్యమంత్రిగా ఉండడానికి ముఖ్య కారణం యాదవ సోదరులు ఇచ్చిన భరోసా అని గుర్తుచేసుకున్న ఆయన, తెలంగాణ ఉద్యమంలో అంజన్ కుమార్ యాదవ్ పాత్ర మరపురానిదన్నారు. అంజన్ కుమార్‌ను గెలిపించి ఉంటే మంత్రి అయ్యి ఉండేవారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో విజయ్ డైయిరీ, హెరిటేజ్ డైయిరీ వచ్చింది. కానీ నగరంలో పేదవాడి నుంచి పెద్దోళ్ల వరకు పాలు కావాలన్నా వారి పిల్లలకు బలం కావాలన్నా యాదవుల సోదరులు పంచిన పాలే. పశుసంపదన పండగ పూట పూజించి పశుసంపదన కూడా దేవుళ్లతో సమానంగా పూజిస్తున్న యాదవులు సంస్కృతి దేశానికి ఆదర్శం. మూసీ అభివృద్ధికి సైతం యాదవులు అండగా నిలవాలి' అన్నారు. ముఖ్యమంత్రి సదర్ అంటే యాదవుల ఖదర్ అన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, యాదవులకు రానున్న రోజుల్లో పదవుల్లో మరిన్ని అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. శ్రీకృష్ణుడిని ఆదర్శంగా తీసుకునే యాదవులు ధర్మం వైపు నిలబడాలని కోరారు. ఇక నుంచి ఏటా ప్రభుత్వమే అధికారికంగా సదర్ ఉత్సవం నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. మూసీ ఆధ్వానంగా తయారైందని, అందుకే మూసీని ప్రక్షాళన చేసి పునరుద్ధరించి అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ నగరం అభివృద్ధి చేయడం యాదవుల బాధ్యత కూడా అని ఉద్ఘాటించారు. యువకుడైన అనిల్ కుమార్‌ను రాజ్యసభకు పంపడం యాదవులపై ముఖ్యమంత్రికి ఉన్న ప్రత్యేక దృష్టికి నిదర్శనమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాగా ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి యాదవులు తరలివచ్చారు. అలాగే నగర నలు మూలల నుంచి యాదవులు సదర్ దున్నలను తీసుకు వచ్చి ఆడించారు. ఈ సందర్భంగా ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కోరిక మేరకు సీఎం రేవంత్‌రెడ్డి సదర్ స్టెప్పులు వేసి అందరిని అలరించారు.

# జన్వాడలో ఫామ్‌హౌస్‌పై ఎస్‌వోటీ పోలీసుల దాడులు

- కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల అతిథిగృహంలో అర్ధరాత్రి మద్యంపార్టీ
- 42 మంది అరెస్టు.. విదేశీ మద్యం స్వాధీనం
- ఓ వ్యక్తి డ్రగ్స్ సేవించినట్లు నిర్ధారణ



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 (ప్రజా మంటలు):**
బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల ఫాంహౌస్‌లో డ్రగ్స్ పార్టీ నిర్వహించినట్లు స్పెషల్ పార్టీ, సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు నిర్ధారించారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం జన్వాడ గ్రామంలోని రిజర్వ్ కాలనీలోని రాజ్ పాకాల ఫాంహౌస్‌లో శనివారం రాత్రి డ్రగ్స్ పార్టీ నిర్వహించినట్లు పోలీసులు తేల్చారు..భారీ శబ్దాలతో ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. పురుషులు, మహిళలు సహా మొత్తం 42 మందితో నిర్వాహకులు మద్యం పార్టీ నిర్వహించారు. ఫామ్‌హౌస్ యజమానిని కేటీఆర్ బంధువు రాజ్ పాకాలగా గుర్తించారు. ఇక్కడ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించిన పోలీసులు.. విజయ్ మద్దూరి అనే వ్యక్తి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధరించారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. విదేశీ మద్యం సహా భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ యాక్ట్ సెక్షన్ 34 కింద మరో కేసు నమోదు చేశారు. క్యాసినో పరికరాలు, ప్లేయింగ్ కార్డ్స్, ప్లాస్టిక్ కాయిన్స్ సైతం ఇక్కడ లభ్యమయ్యాయి. దీంతో క్యాసినో నిర్వహించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. 30 ఎకరాల్లో రాజ్ పాకాల ఫామ్‌హౌస్ విస్తరించి ఉంది.

**జన్వాడలో సోదాలు చేసి.. రాయదుర్గంలో రచ్చ చేయడం సరికాదు: భారాస**

జన్వాడ ఫామ్‌హౌస్‌పై దాడుల నేపథ్యంలో రాయదుర్గంలోని ఓరియన్ విల్లాస్‌లో పోలీసులు సోదాలు నిర్వహించారు. దీనిపై భారాస నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గాజాపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్..

- 45 మంది మృతి
- ఇజ్రాయెల్‌లో ఉగ్రదాడి
- 35 మంది గాయాలు..
- పలువురి పరిస్థితి విషమం



**గాజాస్ట్రిప్ (ప్రజా మంటలు):**
ఇజ్రాయెల్– హమాస్‌ల మధ్య యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. తాజాగా ఇజ్రాయెల్ దళాలు ఉత్తర గాజాపై విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో సుమారు 45 మంది మృతి చెందినట్లు సమాచారం. ఉత్తర గాజాలోని బీట్ లాహియాలో ఆరు భవనాలపై ఇజ్రాయెల్ దళాలు దాడులు చేశాయి. ఈ దాడుల్లో 35 మంది మృతి చెందారు. అదేవిధంగా ఓ ఇంటిపై జరిగిన మరో దాడిలో 10 మంది మృతి చెందగా.. అనేక మంది గాయపడినట్లు తెలుస్తోంది. తాజా దాడులపై కౌన్సిల్ ఆన్ అమెరికన్ ఇస్లామిక్ రిలేషన్స్ (సీఏఐఆర్) స్పందించింది. గాజాపై దాడులను విరమించి, సాధారణ పౌరుల ప్రాణాలు కాపాడాలని అమెరికాను కోరింది. ఈ దాడులను ఐడీఎఫ్ సైతం ధృవీకరించింది. హమాస్ కమాండ్ సెంటర్ లక్ష్యంగా ఈ దాడులు చెసినట్లు తెలిపింది. మరోవైపు.. ఈ దాడులను జోర్డాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. 'ఈ దాడులు అంతర్జాతీయ మానవతా చట్టాలకు కఠోరమైన సవాలు. అమాయక పౌరుల లక్ష్యంగా దాడులు చేయడం దారుణం' అని ఎక్స్ వేదికగా పేర్కొంది. మరోవైపు బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాల్లోని రెండు భవనాలను ఖాళీ చేయాలని లెబనాన్ నివాసితులకు ఇజ్రాయెల్ దళాలు సూచించాయి. ఆ ప్రాంతం లక్ష్యంగా వైమానిక దాడులు చేయనున్నట్లు తెలిపాయి.

ఇజ్రాయెల్‌లో ఉగ్రదాడి

**– 35 మంది గాయాలు.. పలువురి పరిస్థితి విషమం**

ఇరాన్‌పై ఐడీఎఫ్ దాడులకు పాల్పడిన కొన్ని గంటల్లోనే ఇజ్రాయెల్ రాజధాని సమీపంలో ఉగ్రదాడి చోటుచేసుకుంది. టెల్ అవీవ్ సమీపంలోని ఓ బస్టాండులోకి ట్రక్కు దూసుకు వచ్చి పలు వాహనాలను ఢీకొట్టింది. ఈ ఘటనలో దాదాపు 35 మంది గాయపడగా.. అందులో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటన ఇజ్రాయెల్ రక్షణ దళాలకు చెందిన గ్లిలాట్ బేస్ బయట జరిగింది. దీంతో అక్కడే ఉన్న సాయుధ దళాలు ట్రక్కు డ్రైవరును మట్టుబెట్టాయి. ఈ ఘటనను ఉగ్రచర్యగా ఇజ్రాయెల్ దళాలు అనుమానిస్తున్నాయి.ం


# దోచుకోవడానికే మూసీ పునరుజ్జీవం

**- రుణమాఫీకి, రైతుబంధుకు లేని డబ్బులు సుందరీకరణకు ఎలా వచ్చాయి?: కేటీఆర్**



**హైదరాబాద్, (ప్రజా మంటలు):**
స్థిరాస్తి వ్యాపారం కోసమే మూసీ పునరుజ్జీవం చేస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రుణమాఫీకి, రైతుబంధుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవుకాని, మూసీ పునరుజ్జీవనానికి మాత్రమే డబ్బులు ఉన్నాయని చెప్పారు. మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోచుకుంటున్నదని విమర్శించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, లూటిఫికేషన్‌కే వ్యతిరేకమని చెప్పారు. హైదరాబాద్ నాచారంలో ఎస్టీపీని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగడంలో తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నదని చెప్పారు. పదేండ్లపాటు ప్రణాళికబద్ధంగా ఒక్కో రంగాన్ని సరిదిద్దుకుంటూ వచ్చామన్నారు. ఇంటింటికీ నీళ్లు ఇచ్చే తొలి రాష్ట్రంగా తెలంగాణను మార్చామని తెలిపారు. 'హైదరాబాద్‌లో తాగునీరు, కరెంటు కష్టాలు లేకుండా చేశామన్నారు. వర్షాలతో వరదలు పోటెత్తకుండా చర్యలు తీసుకున్నాం. కోట్ల రూపాయలతో సిటీలోని నాలాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీని అభివృద్ధి చేశాం. మూసీ నీరు శుద్ధి కోసం ఎస్టీపీలు ఏర్పాటు చేశాం. ప్రతిరోజు దాదాపు 20 కోట్ల లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేసేలా చర్యలు తీసుకున్నాం.

## ప్రజా నాడి




# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మరికొద్ది రోజుల్లో బస్సు యజమానులుగా డ్వాక్రా మహిళలు
- దీపావళి కానుకగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు
- యడవెల్లి అభివృద్ధికి రూ. 13 కోట్లు కేటాయింపు
- ప్రతి నిమిషం విలువైంది.. ఉరుకుల పరుగులతో అభివృద్ధి చేసుకుందాం
- పది సంవత్సరాలు మధిర అభివృద్ధికి నిధులు ఇవ్వని గత బిఆర్ఎస్ సర్కార్
- ఖమ్మంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనల్లో డిప్యూటీ సీఎం భట్టి



**ఖమ్మం (ప్రజా మంటలు):**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దీపావళి కానుకగా పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు సాయం అందించబోతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఆదివారం రాత్రి ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో 8 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ యడవల్లి లో కొలువై ఉన్న మనందరి ఆరాధ్య దైవమైన యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో మనందరికీ శుభం జరగాలని ప్రతి కార్యక్రమాన్ని ఇక్కడి నుంచే తాను ప్రారంభిస్తానని చెప్పారు. నియోజకవర్గంలో చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర, ఎన్నికల ప్రచారం ఈ దైవ సన్నిధి నుంచే ప్రారంభించడం దేవుడు ఆశీస్సులు, మీ అందరి దీవెనలతో విజయం సాధించానని వివరించారు. యడవెల్లి గ్రామ అభివృద్ధికి ఇప్పటికి 13 కోట్ల రూపాయలు కేటాయించినట్లు వివరించారు. యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అభివృద్ధి కోసం రూ.4.74 కోట్లు, యడవెల్లి గ్రామం నుంచి మాదాపూర్ కట్టలూరు గ్రామానికి 8 కోట్ల రూపాయలతో బిటి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం వల్ల అనుకున్నంత అభివృద్ధి చేయలేకపోయమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మధిర నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తీసుకు వస్తున్నట్లు చెప్పారు. మధిర శాసనసభ్యుడిగా గెలిపించడం వల్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్న నేను ప్రభుత్వంలో కీలకంగా ఉండటంవల్ల నిధులు తీసుకురా

## పాలిట్రిక్స్

గుట్టు రట్టయిన
గులాబీల బాగోతం,
గురుకుల దుస్థితికి గత
పాలకుల మనోగతం!
అధికారులనెదిరించి
అధిక బాడుగలు,
అద్దెసుల గల్లంతు
చిత్ర విచిత్రాలు!

- న్యాలకంటి నారాయణ
9346200066

మొదటి పేజీ తరువాయి

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

గలుగుతున్నానని వివరించారు. ఈ ఐదు సంవత్సరాలు ఒక నిమిషం కూడా వృధా చేయకుండా గురుకుల పరుగులతో రాష్ట్రాన్ని, మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. ఒక నిమిషం వృధా చేసిన అభివృద్ధిలో వెనుకబడి పోతామన్న విషయాన్ని గ్రహించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



**మరికొద్ది రోజుల్లో బస్సు యజమానులుగా డ్వాక్రా మహిళలు: భట్టి విక్రమార్క**

మహిళాభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం కలెక్టరేట్‌లోని మహిళా శక్తి క్యాంటీన్, బస్సు షెల్టర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.వడ్డీలేని రుణాలు ఇచ్చి మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతామన్నారు. వాళ్లకు రూ.25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు."ఆర్టీసీలో డ్వాక్రా సంఘాలను భాగస్వామ్యం చేయాలని ఆలోచిస్తున్నాం. మరికొద్ది రోజుల్లో డ్వాక్రా మహిళలు బస్సు యజమానులుగా మారతారు. వాళ్లకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయిస్తాం. ఆ వాహనాలను ఆర్టీసీకి అద్దెకు ఇప్పిస్తాం. మహిళల భాగస్వామ్యంతో ఖమ్మంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తాం. వడ్డీ లేని రుణాల పంపిణీని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలి" అని భట్టి విక్రమార్క తెలిపారు.

# కేబినెట్ నిర్ణయాల పట్ల ఉద్యోగులలో తీవ్ర అసంతృప్తి

జనగామ అక్టోబర్ 27 (ప్రజామంటలు) :
ఐదు వాయిదాల కరువు భత్యం (డిఎ) పెండింగ్ లో ఉండగా రాష్ట్ర క్యాబినెట్ ప్రస్తుతం ఒక్క వాయిదా డి ఎ మాత్రమే విడుదల చేయడం, పెండింగ్ బిల్లుల చెల్లింపు గురించి స్పష్టత ఇవ్వకపోవడం పట్ల ఉద్యోగ, ఉపాధ్యాయులంతా తీవ్ర అసంతృప్తితో ప్రభుత్వ సాచివేత వైఖరిని నిరసిస్తున్నారని టీపీటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్ మీడియాతో తెలిపారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం పెట్టే ఖర్చులన్నీ పెడుతూనే ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వాల్సిన డిఎ లకే ఆర్థిక పరిస్థితి ఆటంకం అవుతుందా అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లో బకాయి పడిన మూడు వాయిదాల డిఎ విడుదల చేస్తామని, పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్దరిస్తామని, జిఒ 317 బాధితులందరికీ న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని గత పదినెలలుగా ప్రభుత్వంపై వత్తిడి చేయకుండా ఉద్యోగ ఉపాధ్యాయులు ఓపిక పట్టారు. పది నెలలు గడిచినా ఉద్యోగ ఉపాధ్యాయుల ఏ ఒక్క సమస్య పరిష్కరించ లేదన్నారు. ధరల సూచీకి అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం ప్రకటించ బడుతుంది. గత ప్రభుత్వం మూడు వాయిదాల డిఎ బకాయి పడితే ఈ ప్రభుత్వం వచ్చాక మరో రెండు కలవగా మొత్తం అయిదు వాయిదాల డిఎ బకాయి పడింది. కనీసం ఎన్నికల్లో ఇచ్చిన హామి ప్రకారం మూడు వాయిదాల డిఎ అయినా ఇప్పుడు ఇస్తారని ఉద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్న సందర్భంలో కేవలం ఒక్క డిఎ మాత్రమే విడుదల చేయటం ఉద్యోగులు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రభుత్వం వెంటనే మూడు డి ఎ లు ప్రకటించాలని, సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న సాధారణ భవిష్య నిధి, రాష్ట్ర ప్రభుత్వ సాధారణ భీమా, సంపాదిత సెలవు, వైద్య ఖర్చులు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.





# నూతన మహిళా మండలి ఏర్పాటుకు సన్నాహక సమావేశం

జగిత్యాల అక్టోబర్ 27 (ప్రజా మంటలు) :
జగిత్యాల జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వీధిలో మహిళలు నూతనంగా ఏర్పాటు చేయబోయే మహిళా మండలి సన్నాహక సమావేశం రామమందిరంలో నిర్వహించారు. మహిళలు సంఘటితంగా ఉండి ఆర్థిక స్వావలంబనకై ముందడుగు వేయడానికి మహిళల ఐక్యత ఎంతైనా అవసరమని వక్తలు పేర్కొన్నారు. సమకాలీన సమాజంలో ఎదురవుతున్న సమస్యలను ఎదుర్కోవడానికి మహిళలు సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అదేవిధంగా మహిళలు సాధికారతతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమని అన్నారు .త్వరలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు జయ, సుహాసిని ,సాకేత తదితరులు తెలియజేశారు. కుటుంబ నిర్వహణలో మహిళల పాత్ర కీలకమైనదని మహిళలు కేవలం ఇంటికి పరిమితం కాకుండా సాటివారికి సహకరించడంలో ముందుండాలని అన్నారు.

# జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో విట్టంపేట వద్ద సాగర్ కాల్వలో స్నానానికి వెళ్లిన డాక్టర్ ఉదయ్ గల్లంతు

మెట్ పల్లి అక్టోబర్ 27(ప్రజా మంటలు) :
మేట్ పల్లి మం. విట్టంపెట్ గ్రామ శివారులో ఎస్సారెస్పీ వరద కాలువలో సరదాగా స్నానానికి వెళ్లిన ముగ్గురు వైద్యులలో ఒకరు గల్లంతయ్యారు. డిఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం మెట్లచిట్టాపూర్ గ్రామనికి సరదాగా వచ్చిన వైద్యులు తిరిగి విట్టంపెట్ గ్రామ శివారులో గల వరద కాలువ నుంచి తిరిగి వెళ్తుండగా ఎస్సారెస్పీ కాలువలో ప్రశాంత్,ఉదయ్ కుమార్ అనే వైద్యులు సరదాగా స్నానానికి వెళ్ళగా ఒక్కసారి వరద నీరు ఎక్కువ ఉండటంతో ఉదయ్ కుమార్ అనే వ్యక్తి ఊపిరి ఆడక నీటిలో గల్లంతు అవడంతో, వెంటనే ప్రశాంత్ అక్కడ ఉన్న సమాచారం అందించారని తెలిపారు.



గల్లంతైన వైద్యులు ఉదయ్ స్వస్థలం హన్మకొండ కాగా మెట్ పల్లి పట్టణంలోని యశోద ఆసుపత్రిలో డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్నాడని గల్లంతైన వ్యక్తి కోసం సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై చిరంజీవి సిబ్బంది తో గాలింపు చర్యలు చేపడుతున్నరని అన్నారు. ఫైర్ స్టేషన్ సిబ్బందికి కూడా సమాచారం అందించామని రాత్రి వరకు గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపడతామని తెలిపారు.

# లింగాల ఘనపూర్ టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ

జనగామ అక్టోబర్ 27 (ప్రజామంటలు) :
టిఎస్ యుటిఎఫ్ లింగాల ఘణపురం మండలం శాఖ నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడిగా తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నర్సింహులు, ఉపాధ్యక్షులుగా కేంద్రసేనారెడ్డి మరియు సునిత , కోశాధికారిగా తెరాల నవీన్ కుమార్ , కార్యదర్శులుగా కె.శ్రీకాంత్ , ఎలిజబెత్, శోభారాణి,బి. శ్రీనివాస్ , ఆడిట్ కమిటీ కన్వీనర్ గా పి.మర్రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా వ్యవహరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలకు బదులు ఒక్క డిఎ మాత్రమే ప్రకటించడం విచారకరమనీ, ప్రభుత్వం చేయాల్సిన అన్ని ఖర్చులు చేస్తూనే ఉద్యోగుల విషయం వచ్చేసరికి మాత్రమే ఆర్థిక పరిస్థితి బాగాలేదు,అనడం సమంజసం కాదని, న్యాయబద్ధంగా ఉద్యోగులకు ఇవ్వాల్సిన అన్ని డిఎలు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎం.ఎల్.సి ఎన్నికల సందర్భంగా అర్హత గల ఉపాధ్యాయులు అందరూ ఓటుహక్కు నమోదు పూర్తి చేసుకోవాలని కోరారు.





# బిసి కుల గణన పై బీజేపీ వైఖరి వెల్లడించాలి

## డిసెంబర్ 5 , 6 తేదీల్లో ఢిల్లీని ముట్టడిస్తాం -దొగ్గలి శ్రీధర్

కరీంనగర్ అక్టోబర్ 27 (ప్రజా మంటలు) :
తెలంగాణ రాష్ట్ర తరహాలోనే, దేశవ్యాప్తంగా కూడా జాతి గణనలో బీసీ కులగణను చేపట్టాలని, బీసీ కులగణనపై బిజెపి ప్రభుత్వం తమ వైఖరిని వెల్లడించాలని, బీసీ కులగణన చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ ఇప్పుడు పూర్తిగా విస్మరించిందని, బిజెపి సపశతాయిన వఖైరాయి వెల్లడించ కుంటే డిల్లిని ముట్టడిస్తామని జిల్లా బీసీ సనహగ కార్యదర్శి దుగ్గాలి శ్రీదర్ ఒకప్రకటనలో తెలిపారు. జాతి జనగణలో కులగణను చేపట్టి బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచాలన్నారు. సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50% పరిమితిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను తీసుకువచ్చిందే బిజెపి ప్రభుత్వం అని అన్నారు.





# గంగుల కమలాకర్ ను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల అక్టోబర్ 27 (ప్రజా మంటలు) :
మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ మాతృమూర్తి ఇటీవల మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, జువ్వాడి చంద్రశేఖర రావు కరీంనగర్ పట్టణంలోని గంగుల నివాసంలో కమలాకర్ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం తెలిపి, కమలాకర్ ను పరామర్శించారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కోసం విస్తృత ప్రచారం



హనుమకొండ అక్టోబర్ 27 (ప్రజా మంటలు) :
హనుమకొండ జిల్లాలో సెప్టెంబర్ 1 నుండి అక్టోబర్ 31 వరకు పట్టణాలు మరియు గ్రామాలలో హెచ్చయివి, ఎయిడ్స్ పై విస్తృత అవగాహన సదస్సులను నిర్వహింస్తున్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా వరంగల్ పోలీసు హెడ్ క్వార్టర్స్ వద్ద నిర్వహించిన సైకిల్ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఏజె పెడల్స్, ట్రై సిటి సైకిల్ రైడర్స్, టి.బి హాస్పిటల్, ఐ.సీ.టీ.సి, వర్ధన్నపేట ఐ.సి.టి.సి.సంపూర్ణ సురక్ష కేంద్రం మరియు ఆర్.డి.ఎం.ఎం. సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా టి.బి హాస్పిటల్ కౌన్సిలర్ రాపర్తి సురేష్, వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి కౌన్సిలర్ నీలారపు అశోక్ కుమార్ రుద్రమదేవి మహిళ మండలి ప్రాజెక్ట్ మేనేజర్ ఈశ్వర్, సంపూర్ణ సురక్ష మేనేజర్ ఇక్బాల్ పాషా హెచ్చయివి, ఎయిడ్స్ మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించే కృషి చేస్తున్నామన్నారు. ఆరోగ్య సంరక్షణలో జాగ్రత్తలు పాటించడం ద్వారా హెచ్.ఐ.వి నుండి రక్షణ పొందవచ్చని, ఇది నివారణకు చికిత్స కంటే మేలని అన్నారు.ఈ సందర్భంలో వారు హెచ్ఐవి పట్ల వివక్ష చూపకూడదని, ఇది హెచ్.ఐ.వి/ఎయిడ్స్ చట్టం-2017 ప్రకారం శిక్షార్హమైన నేరమని స్పష్టం చేశారు. సందేహాల నివృత్తి కోసం జాతీయ హెల్ప్ లైన్ 1097 కు ఫోన్ చేయవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఆర్.డి.ఎం.ఎం. ఔట్రిచ్ వర్కర్లు అక్షర, కవితతో పాటు యువత, వృద్ధులు, పోలీసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి కాంపైన్ ఆన్ హెచ్ ఐ వి ఎయిడ్స్ లపై అవగాహన

హసన్పర్తి అక్టోబర్ 27 (ప్రజా మంటలు) :
హన్మకొండ కె యు రోడ్ సింగారం, లోని ఏకశిల హై స్కూల్ పిల్లలకు ఆర్ డి ఎమ్ ఎమ్, సి బి ఓ సంస్థ వారు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఎమ్ ఎమ్ ప్రాజెక్టు మేనేజర్ వి. ఈశ్వర్ మాట్లాడుతూ హెచ్ ఐ వి వైరస్ ఒకరినుంచి మరొకరికి కేవలం నాలుగు మార్గాల్లో వ్యాపిస్తుందని 1. సరియైన అవగాహన లేని అసురక్షీత లైంగిక సంబంధాల ద్వారా, 2. హెచ్ ఐ వి వైరస్ లతో కలుషితమైన డ్రగ్స్, మత్తుమందు సూదులు ద్వారా, 3. హెచ్ ఐ వి వైరస్ లతో కలుషితమైన రక్త మార్పిడి ద్వారా, 4. హెచ్ ఐ వి సోకిన గర్భిణీ స్త్రీలు ఏ ఆర్ టి మందులు వాదనట్లైతే వారికి పుట్టబోయే బిడ్డలకు తప్పక హెచ్ ఐ వి సోకుద్దని, నాలుగు మార్గాల ద్వారా తప్ప ఇంకెవిధంగా సోకదని పిల్లలకు అర్థమయ్యే విధంగా చాలా చక్కగా వివరించారు, హెచ్ ఐ వి బారిన పడకుండా అందరు ఏ బి సి డి ఫార్ములా (" ఏ అంటే ఆఫ్టర్ మ్యారేజ్ ఓన్లీ సెక్స్ జోలికి వెళ్ళాలని, బి అంటే బి ఫేత్ ఫుల్ టు స్పౌజ్ అంటే భార్య భర్త పట్ల, భర్త భార్య పట్ల నమ్మకంగా వుండాలని, సి అంటే సెక్స్ తప్పనిసరయితే కండోమ్ వాడాలని, డి అంటే పైన తెలిపిన ఏ బి సి ఫార్ములా పాటించినట్లయితే తప్పకుండా డెత్ అవుతారు)ను పాటించాలని సూచించారు. 2030 సంవత్సరం లోగ మన భారతదేశం లో హెచ్ ఐ వి నీ లేకుండా చెయ్యాలని న్యాకో సంకల్పించిందని దీనికి అందరం సహకరించాలని కోరారు. ఇంకా హెచ్ ఐ వి పైన పూర్తి సమాచారం కోసం 1097 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఎమ్ ఎమ్ స్టాఫ్ మెంబెర్స్ ఓ ఆర్ దబ్ల్యూలు అక్షర, అరుణ, మయూరి లు మరియు స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.



# మద్యానికి బానిసై.. అర్థాంతరంగా తనువు చాలించాడు..

## ఇన్ఫెక్షన్ కాలు తొలగింపుతో డిప్రెషన్ లోకి ఆటోడ్రైవర్

సికింద్రాబాద్ అక్టోబర్ 27 (ప్రజామంటలు) :
గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఆటోడ్రైవర్ డిప్రెషన్ తో మద్యానికి బానిసై ఆటోలనే చనిపోయిన ఘటన చోటు చేసుకుంది. సీఐ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం....బోయిన్ పల్లికి చెందిన కొల్ల కిరణ్ కుమార్(34) అనే ఆటో డ్రైవర్ గత 9 ఏండ్ల క్రితం రజిత అనే యువతిని పెండ్లి చేసుకున్నాడు. వీరికి ఏడాది వయస్సు కలిగిన కూతురు ఉంది. ఇన్ఫెక్షన్ కారణంగా కిరన్ కాలును తొలగించారు. దాంతో డిప్రెషన్ లోకి వెళ్ళిన కిరన్ అప్పటి నుంచి మద్యానికి అలవాటయ్యాడు. ఈనెల 23న గంటలో తిరిగి వస్తానని భార్య రజితకు చెప్పిన కిరన్ తిరిగిరాలేదు. ఆదివారం ఉదయం గాంధీనగర్ పీఎస్ పరిధిలో జీరా ప్రాంతంలో ఆటోలో కిరన్ శవం కనిపించింది. అతిగా మద్యం సేవించి కిరన్ చనిపోయినట్లు పోలీసులు బావిస్తున్నారు. భార్య రజిత ఫిర్యాదు తో కేసు నమోదు చేసుకొన్న గాంధీ నగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# జనగామలో షాపింగ్ మాల్ లో భారీ అగ్ని ప్రమాదం





జనగామ అక్టోబర్ 27 (ప్రజామంటలు) :
జనగామ జిల్లా కేంద్రంలోని విజయ షాపింగ్ మాల్ లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం బస్ స్టాండ్ రోడ్ లోని విజయ షాపింగ్ మాల్లో ఎగసిపడుతున్న మంటలను చూసి స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. బట్టల షాప్ కావడంతో మంటలు శరవేగంగా వ్యాపిస్తున్నాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.మంటలు అదుపులోకి వచ్చిన తరువాతే ఆస్తి నష్టం, ప్రమాదం ఎలా జరిగిందనే వివరాలు తెలిసే అవకాశం ఉంది. జిల్లా కేంద్రంలో ప్రముఖ వస్త్ర దుకాణం కావడంతో ఆస్తి నష్టం భారీగా వుంటుందని భావిస్తున్నారు.



## అక్షర మహిళా సమాఖ్య భవన స్థలానికి ఎమ్మెల్యేకు వినతి

జగిత్యాల అక్టోబర్ 27 (ప్రజా మంటలు) :
ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసిన జగిత్యాల అర్బన్ మండలం అక్షర మహిళ సమాఖ్య సభ్యులు. జగిత్యాల అర్బన్ మండల అక్షర మహిళా సమాఖ్య కు (సెర్ఫ్/ఐకెపికి) భవనం లేనందున ఇబ్బందిగా ఉందని, కావున అర్బన్ మండల మహిళా సమాఖ్య కు భవనం నిర్మాణానికి స్థలం కేటాయించి,నిధులు మంజూరు చేయగలరని వినతి పత్రాన్ని అందజేసిన అక్షర మహిళా సమాఖ్య సభ్యులు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,దేశవేని గంగాభవాని, కళావతి, అంబటి జమున ,సుమలత, దుంపేట విజయ ,లక్ష్మి, లత ఎల్లవ్వ,తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది చెరువుల దూకి ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 27 (ప్రజామంటలు) :



బండ లింగాపూర్ గ్రామానికి చెందిన గడ్డల జ్యోతి (55), గత పది సంవత్సరాలుగా షుగర్ మరియు హైబీపీతో పాటు మోకాలు నొప్పులతో బాధపడుతున్నదని, ఎన్ని హాస్పిటల్ లో తిరిగిన తన యొక్క అనారోగ్యం బాగుపడకపోవడంతో జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకొన్నట్లు పోలీసులు తెలిపారు. ఇంటి నుండి బయటకు వెళ్లి బండ లింగాపూర్ గ్రామ పెద్ద చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నదని మృతురాలి కొడుకు అయిన గడ్డల విక్రం %ఊఊ%చిన ఫిర్యాదు మేర ఇబ్రహీంపట్నం ఎస్సై ఏ.అనిల్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్సీ ఇంద్రసేన రెడ్డి మృతి పట్ల ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి సంతాపం

హైదరాబాద్ అక్టోబర్ 27 (ప్రజామంటలు) :



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ ఇంద్రసేన రెడ్డి మృతి పట్ల రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి సంతాపం తెలిపారు. యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పీసీసీ ఉపాధ్యక్షుడిగా, పలు కార్పొరేషన్ల చైర్మన్ గా , ఎమ్మెల్సీ గా బాధ్యతలు నిర్వహించి ప్రజలకు ఎంతో సేవ చేసారని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ఇంద్రసేన రెడ్డి కుటుంబ సభ్యులకు చిన్నారెడ్డి తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

# గ్రామ దేవతల చల్లని దీవెనలతో సుభిక్షంగా ప్రజలు

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని

### హమాలీబస్తీలో బొడ్రాయి వార్షికోత్సవ పూజలు



సికింద్రాబాద్, అక్టోబర్ 27 (ప్రజామంటలు) :
గ్రామ దేవతల చల్లని దీవెనలు, ఆశీస్సులు ప్రజలపై ఉండాలని, సుఖ సంతోషాలతో జీవించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. ఆదివారం బన్సీలాల్ పేట డివిజన్ హమాలీ బస్తీలో బొడ్రాయి ప్రతిష్టించి ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహించిన వార్షిక పూజలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. బొడ్రాయికి పూజలు నిర్వహించిన అనంతరం ఆయన బస్తీ వాసులను ఉద్దేశించి మాట్లాడారు. బస్తీ ప్రజలు అనేక సమస్యలతో అవస్థలు పడుతున్నారని, బొడ్రాయి ప్రతిష్టిస్తే అంతా మంచి జరుగుతుందని పండితులు సూచించారని చెప్పారు. పండితుల సూచనల తో తలసాని శ్రీనివాస్ యాదవ్ సహకారంతో నూతన బొడ్రాయిని పండుగ వాతావరణంలో గత సంవత్సరం ప్రతిష్టించడం జరిగిందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. బొడ్రాయి ప్రతిష్ట జరిగిన నాటి నుండి బస్తీలో అందరం ఎంతో సంతోషంగా ఉన్నామని బస్తీ వాసులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, నాయకులు వెంకటేషన్ రాజు, లక్ష్మీపతి, రమణ, సురేష్, బస్తీ వాసులు పాల్గొన్నారు.





## ఐ ఎం ఏ ఆధ్వర్యం లో మెగా వైద్య శిబిరం

జగిత్యాల అక్టోబర్ 27 (ప్రజా మంటలు) :
పట్టణములోని దేవిశ్రీ గార్డెన్స్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ పారిశుధ్య కార్మికుల కొరకు నిర్వహించిన మెగా వైద్య శిబిరం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై, ఎమ్మెల్యే మాట్లాడుతూ, పారిశుద్య కార్మికులు సమాజం లో అంతర్భాగం అన్నారు. పారిశుద్య కార్మికులు పై సమాజం లో చిన్న చూపు వద్దన్నారని, కార్మికుల వల్లనే పట్టణం పచ్చదనం, పారిశుధ్యం, పరిశుభ్రంగా ఉందన్నారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ మెగా వైద్య శిబిరం అభినందనీయం..ఉచిత పరీక్షలు, మందులు అందించడం సంతోషంగా ఉందని, వైద్య పరీక్షల్లో ఏమైనా వ్యాధులను గుర్తిస్తే వారికి ఐ ఎం ఏ మరియు ప్రభుత్వ పరంగా ఆదుకుంటా అని కార్మికులకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, డి ఎం హెచ్ ఓ డా. సమీయొద్దీన్,ఐ ఎం ఎ అధ్యక్షులు జి.హేమంత్ ,ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనివాస్,కోశాధికారి డా.సుధీర్ కుమార్,స్థానిక కౌన్సిలర్ క్యాధాసు నవీన్,మెప్మ ఏ ఓ శ్రీనివాస్, ,డా.శంకర్,డా.రామకృష్ణ,కౌన్సిలర్లు చుక్క నవీన్, అల్లే గంగసాగర్, నాయకులు కోలగాని సత్యం, శరత్ రావు,దాసరి ప్రవీణ్,చెట్పల్లి సుధాకర్, ప్రభాత్ సింగ్ ఠాగూర్, వైద్యులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వంగ మహేందర్ రెడ్డిని గెలిపించండి

### అంకిత భావంతో పని చేయండి

### నూతన ఉపాధ్యాయుల సమ్మేళనం

### పీఆర్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి



**జగిత్యాల అక్టోబర్ 27 (ప్రజా మంటలు) :**
పిఆర్టీయు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు యల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పొన్నాల గార్డెన్ లో డిఎస్సి 2024 నూతన ఉపాధ్యాయుల సమ్మేళనం-విద్యా సదస్సును ఆదివారం నిర్వహించారు.ముఖ్య అతిధి పీఆర్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ అంకితభావం తో పనిచేసి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలల మనుగడ కు కృషి చేయాలని నూతన ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను మేధావుల తీర్చి దిద్దాలని అన్నారు.ఉపాధ్యాయుల ఎన్నో సమస్యలను పీఆర్టీయు సంఘం పరిష్కరించిందని గుర్తుచేశారు .భవిష్యత్తులో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, పాఠశాలల అభివృద్ధికి పీఆర్టీయు అధికార ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు తో గెలిపించాలని ఉపాధ్యాయులను,సభ్యులను కోరారు.కేజీబివి లో పని చేసే మహిళా ఉపాధ్యాయులకు క్యాజ్వేల్ సెలవులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. విద్య రంగంలో ఉన్న జీవోల పట్ల, సర్వీస్ సంబందించిన విషయాలను పుట్ట శ్రీనివాస్ రెడ్డి నూతన ఉపాధ్యాయులకు అవగహన కల్పించారు. పిఆర్టీయు జగిత్యాల జిల్లా శాఖ పక్షాన 290 మంది నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి ఆనంద్ రావు, ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి, సిద్దిపేట అధ్యక్షులు ఇంద్రాసేన రెడ్డి, రాష్ట్ర సొసైటీ అధ్యక్షులు సురేఖ జయప్రద శశికళ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## జగదేవ్ పేటలో ఎమ్మెల్యేకు సన్మానం కాంగ్రెస్‌లో చేరిన యువత





ఎండపెల్లి అక్టోబర్ 27 (ప్రజామంటలు) :
జగదేవ్ పేట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో లక్ష్మణ్ కుమార్ ను ఘనంగా సన్మానించారు, గ్రామానికి చెందిన యువకులు,గ్రామస్తులు పెద్ద మొత్తంలో లక్ష్మణ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగదేవ్ పేట గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నాకు ఇంత పెద్ద మొత్తంలో స్వాగతం పలికి నన్ను సన్మానించినందుకు చాలా సంతోషంగా ఉందని, అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే పెద ప్రజలకు మేలు జరుగుతుందని భావించి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన యువకులు, గ్రామస్థులకు స్వాగతం పలుకుతున్నామని అన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ముందుకు వెళ్ళడం జరుగుతుందని,ఇచ్చిన ఆరు గ్యారేంటిలలో భాగంగా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,ఆరోగ్య శ్రీ పరిధిని 10 లక్షలకు పెంపు,రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ,ప్రతి ఏటా రైతు భరోసా,సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసి చూపడం జరిగిందని, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను కూడా మంజూరు చేయడం జరిగిందని,త్వరలోనే అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,ప్రతి పేదవాడికి అండగా ఉంటుందని,ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని,జగదేవ్ పేట గ్రామాల్లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని,ఎవరికి ఎటువంటి అవసరం ఉన్న నేరుగా వచ్చి నన్ను కలవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల సాహిత్యంలో ధృవతార అవసరం

## అక్టోబర్ 28... అవసరాల రామ కృష్ణారావు వర్ధంతి




రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

అవసరాల రామకృష్ణారావు ప్రముఖ సాహితీ వేత్త, నవలా రచయిత. తెలుగు సాహిత్యం బతికి బట్టకట్టినంతకాలం గుర్తుంచుకునే కథా భీష్ముడు. ఆయన 1931, డిసెంబర్ 21న చెన్నైలో జన్మించి న రామ కృష్ణారావుకు బాల సాహిత్యంలో అజరా మరం గా నిలిచిన చందమామతో ఆయనకు గల బంధం, అనుబంధం విడదీయరానిది.

ఏడు పదుల ఏళ్ళకిందట తన 15 సంవత్సరాల తొలి సంధ్య లో చందమామ 1947 జూలై సంచిక 'లో 'పొట్టిపిచిక కథ'తో ప్రారంభించింది మొదలు మలి సంధ్యలో 80ఏళ్ళ వయసు వరకు రచనా వ్యాసంగాన్ని కొనసాగించిన విశిష్ట కథా రచయిత. పొట్టి పిచిక కథ ప్రారంభ, ముగింపులు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటాయి.

'పొట్టి పిచిక కథ' రచనే తన విజయ సూత్రం అవుతుందని ఆనాడు, ఏనాడూ అనుకోలే దని చెప్పేవారు. పదిహేనేళ్ల ప్రాయంలో రాసిన, ఈ కథ ఇచ్చే సందేశం నిజంగా అద్భుతం. వెయ్యికి పైగా రచనలు చేసి, తల వంచక, కలం దించక తెలుగు కథకుడిగా కొనసాగి సుదీర్ఘ సాహితీ వ్యాసంగంలో పక్షులతో జంతువులతో మనుషుల్ని కలిపి సామాజికాంశాల్ని అలవోకగా కథా వస్తువులుగా చేసు కోవడానికి చందమామ పత్రికనే భూమిక అని చెప్పేవారు. చందమామ కథ ఇచ్చిన ఊపుతో తాను రాసిన సుప్రసిద్ధ పిల్లల రచనల్లో 'కేటూ డూప్లికేటూ,' 'మేధ మేట్రిక్స్,' మూడు భాగాలూ, 'ఆంగ్రేజీ మేడీజీ,' 'ఆంగ్రేజీ యమ ఈజీ వంటి అరడజను రచనలు భాగమని కూడా ఆయన ఘనంగా చెప్పుకున్నారు. తెలుగులో నవలలు, కథలు వెయ్యికి పైగా రాసి వన్నెకెక్కి న కథా రచయితగా పేరు తెచ్చు కున్నారు. ఆయన తుని ఎస్సార్ ఉన్నత పాఠశాలలో లెక్కలు, సైన్సు బోధించారు. ఒరిస్సాలో ఇంగ్లీషు రీడర్ గా పని చేశారు. విశాఖ పట్నంలో ఇంగ్లీషు లెక్చరర్ గా పని చేశారు. వృత్తి జీవితమంతా ఆంగ్ల భాష బోధించినా, తెలుగు భాష పై ఉన్న వ్యామోహం తోనే దశాబ్దాల కాలంలో వెయ్యికి పైగా రచనలు మాతృ భాష లోనే చేశారు. ఆధునిక సమాజం తెస్తున్న మార్పుల్లో కొన్నింటికి దూరంగానే ఉన్నా నని అంగీకరించారు.

మనం మనుష్యులం, సహ జీవన సౌభాగ్యం, ఇంకానా అంతరాలు? అడుగో మావయ్య, ఆ వెనకే మేరీ, సంపెంగలూ, సన్నజాజులూ, మేం చేసిన తప్పు మీరూ చేస్తారా?, అది ప్రశ్న, ఇది జవాబు, హెడ్మిస్ట్రెస్ హేమ లత, పేక ముక్కలు, కథా వాహిని, గణిత విశారద, కేటూ, డూప్లికేటూ, అర్థమున్న కథలు, రామ చిలుక, మోహన రాగం, మేథమే ట్రిక్స్ 1, మేథ మేట్రిక్స్2 మేథమే ట్రిక్స్3,



అంగ్రేజీ మేడీజీ "తదితర రచనలు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం (1969), తెలుగు విశ్వ విద్యాలయం హాస్య రచయిత పుర స్కారం (1994), జ్యేష్ఠ లిటరరీ అవార్డు (1998), కొలసాని చక్రపాణి అవార్డు (1999), ఢిల్లీ తెలుగు ఎకాడమీ ఉగాది పురస్కారం (2000). ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తెలుగు వైభవం పురస్కారం (2004) తదితర అవార్డులు, పుర స్కారాలు ఆయన కు లభించాయి. అవసరాల 2011, అక్టోబర్ 28న హైదరాబాదులో తుది శ్వాస విడిచి, ఈ లోకాన్ని వదిలి వెళ్ళారు.

## డబ్బు భలే జబ్బు

(రక్త సంబంధాలను సైతం క్షీణింప చేస్తుంది)

డబ్బే మానవజాతి మనుగడకు మూలాధారం
డబ్బు విలువ తెలుసుకొనుట మనిషి కర్తవ్యం
డబ్బు సృష్టితో మొదలైంది మానవజాతి ప్రగతి
డబ్బు సంపాదనతో మొదలైంది మనిషి ప్రగతి

డబ్బు పొదుపుతో వికసిస్తుంది మనిషి భవిష్యత్తు
డబ్బు దుబారాతో నశిస్తుంది మనిషి భవిష్యత్తు
డబ్బు ఇవ్వగలదు సకల సౌఖ్యాలు మనిషికి
డబ్బు తీర్చగలదు అన్ని అవసరాలు మనిషికి

మితిమీరని ఏ పనైనా తెస్తుంది మనిషికి ఆనందం
ఆరోగ్యం
మితిమీరిన ఏ పనైనా తెస్తుంది మనిషికి అశాంతి
అనారోగ్యం
మితిమీరని డబ్బు కాంక్ష తెస్తుంది మనిషికి
సంతోషాన్ని
మితిమీరిన డబ్బు కాంక్ష తెస్తుంది మనిషికి అశాంతిని

డబ్బు పొదుపు లోభితనమైతేశౌ%వస్తుంది మనిషికి
డబ్బు జబ్బు
డబ్బు కాంక్ష హద్దు మీరితే...చేస్తుంది మనిషికి డబ్బు
జబ్బు
డబ్బు ఖర్చు విచ్చలవిడైతే...వస్తుంది మనిషికి డబ్బు జబ్బు
డబ్బు సంపాదనే ప్రధానమైతే...చేస్తుంది మనిషికి
డబ్బు జబ్బు

డబ్బు జబ్బుతో క్షీణిస్తాయి మానవత్వ విలువలు
డబ్బు జబ్బుతో క్షీణిస్తాయి కుటుంబ బంధాలు
డబ్బు జబ్బుతో క్షీణిస్తాయి రక్త సంబంధాలు
డబ్బు జబ్బుతో క్షీణిస్తాయి ప్రేమానురాగాలు

డబ్బు జబ్బే మూలం...పాపభీతి లేని అవినీతి
సంపాదనకు
డబ్బు జబ్బే కారణం...పేరు ప్రఖ్యాతల కోసమే చేసే
దానధర్మాలకు
డబ్బు జబ్బే హేతువు...ప్రకృతిని సైతం
దోచుకోవడానికి
డబ్బు జబ్బే ప్రేరణ...దైవ మానవత్వాలు లేని అశ్లీల
జీవనానికి

కరోనా జబ్బు బంధాలను భౌతికంగా దూరం చేస్తే...
డబ్బు జబ్బు బంధాలను మానసికంగా దూరం
చేస్తుంది
కరోనా కంటే భయంకరమైన వైరస్ ఈ డబ్బు జబ్బు
అందుకే, ఈ డబ్బు జబ్బుతో అందరూ...జరభద్రం.

-నసుబోలు రాజశేఖర్,
తాడేపల్లిగూడెం మండలం,
8330969808





## జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా అక్కినపెల్లి వేణుగోపాల్ నియామకం

జగిత్యాల అక్టోబర్ 27 (ప్రజా మంటలు) :
బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన అక్కినపెల్లి వేణుగోపాల్ ను జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా జిల్లా అద్యక్షులు మైలారపు లింబాద్రి నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంప శ్రీనివాస్ శ్రీకాంత్ మరియి ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ ధర్మపురి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూరగాయల సంతోష్ సారంగాపూర్ అధ్యక్షుడు రాజన్న మాజి అద్యక్షుడు పాత రమేష్ మరియు బీర్ పూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రమేష్ రాజయ్య రాము మండల ఆర్య వైశ్య నాయకులు పాల్గొన్నారు.

## జనగామ ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గం ప్రమాణ స్వీకారం




జనగామ అక్టోబర్ 27 (ప్రజామంటలు) :
ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం జనగామలో ఘనంగా కొనసాగింది. ఉషోదయ కన్వెన్షన్ హాల్‌లో జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం జ్యోతి ప్రజ్వలన ప్రార్థన గీతంతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీ తోపాటు ఉమ్మడి జిల్లా కన్వీనర్ వంగవీటి అశోక్ కుమార్, స్థానిక నాయకులు పజ్జూరి గోపయ్య, జయహరి, మహంకాళి హరిచంద్రగుప్త, మర్యాల అశోక్ అన్ని మండలాల అధ్యక్షులు ఎన్నుకోబడిన కార్యవర్గం హాజరయ్యారు. మహిళా సంఘం కార్యవర్గం సేవాదల్ కార్యవర్గం యూత్ జిల్లా కార్యవర్గం సిటీ యూత్ కార్యవర్గం సుమారు 256 మందికి ప్రమాణస్వీకారం చేసి సన్మానం పొందారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగి శెట్టి ప్రమోద్ కుమార్, కార్యదర్శి గన్ను నరసిహులు మరియు కోశదికారి బెజ్గం భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



## చిట్టాపూర్ లో నరేందర్ రాజుకు సన్మానం

కోరుట్ల అక్టోబర్ 27 (ప్రజా మంటలు) :
జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన నరేందర్ రాజు, ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో, స్కూల్ అసిస్టెంట్ విభాగంలో జిల్లాస్థాయిలో ద్వితీయ శ్రేణిలో రాణించి, ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, భట్రాజు మహిళా సంఘం ఆధ్వర్యంలో అభినందించి ఘన సన్మానం చేశారు. అధ్యక్షురాలు అరువ లక్ష్మి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు చదువుతోపాటు సంస్కారాన్ని విద్యతో పాటు వినయాన్ని విలువలను నేర్పుతూ క్రమశిక్షణ కలిగిన పౌరులుగా తీర్చిదిద్దినట్లైతే ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షలు తట్టుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో సఫలం అవుతారని అనడానికి నరేందర్ రాజ్ ఒక ఉదాహరణ అని మా కులం నుండి నరేందర్ రాజ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం మా అందరికీ గర్వకారణమని రాబోయే రోజుల్లో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తయారుచేసి సమాజానికి అందించాలని తద్వారా నరేందర్ రాజ్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా మన్ననలు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సునీత, వనజ, పద్మ, అరుణ, శోభ, ఝాన్సీ, శైలజ, రమ, శ్రీదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ విద్యా విదానం రాష్ట్రంలో అమలు చేయాలి

కోరుట్ల అక్టోబర్ 27 (ప్రజా మంటలు) :
రాష్ట్రంలో డిఈఓ, ఏంఈఓ లాంటి అధికారులను, అన్ని స్థాయిల్లో ఉపాధ్యాయుల ఖాళీలను ప్రభుత్వం సకాలంలో భర్తీ చేయాలని సుఖీభవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు బొక్కెనపల్లి నాగరాజు డిమాండ్ చేశారు. డిల్లిలో అమలు చేస్తున్న విద్యా విధానం లాంటి విధానాలు ఇక్కడ అమలు చేయాలన్నారు. మెటుపల్లిలో విద్యా వ్యవస్థపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుఖీభవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొక్కెన పల్లి నాగరాజ్ మాట్లాడారు.

విద్యా కమిషన్ ఛైర్మన్ మరియు మహిళా కమీషన్ చైర్మన్ అలాగే ఇతర సంబంధిత కమిషన్ ల వారు, రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను ప్రత్యక్షంగా సందర్శించి క్షేత్ర స్థాయిలో గురుకులాలలో హాస్టల్ వసతులు బోజన వసతుల పరిస్థితి, పాఠశాలల, కళాశాలల పరిస్థితులను తెలుసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి సూచించారు.

ఈ కార్యక్రమంలో సుఖీభవ సంస్థ ప్రతినిధులు, మెటుపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితి నాయకులు నాంపల్లి గట్టయ్య, గురుకుల పేరెంట్స్ కమిటీ సెక్రెటరీ జనరల్ రేండ్ల శంకర్ లు పాల్గొన్నారు.







తెలంగాణా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జోన్ -2 రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వైద్యులు డా.గురువారెడ్డి ఎన్నిక

## ఒకే డి ఏ అంటూ ఉద్యోగులను మోసపుచ్చుతున్న ప్రభుత్వం

### - ఉద్యోగ సంఘాల జాక్ మాజీ చైర్మన్ అధ్యక్షులు దేవి ప్రసాద్

ఉద్యోగులకు కేవలం ఒక్క విడుత కరువు భత్యం విడుదల చేస్తామని చెప్పి, దీపావళి కానుకగా చిత్రీకరించడం హాస్యాస్పదమని ఉద్యోగ సంఘాల జాక్ మాజీ చైర్మన్ అధ్యక్షులు దేవి ప్రసాద్ విమర్శించారు. రెండు జాక్ ల తో చర్చించిన ముఖ్యమంత్రి కనీసం 3 డి ఎ లు చెల్లిస్తారని ఉద్యోగులు భావించారు. కానీ మంత్రివర్గం కేవలం ఒక్కటి విడుదల చేయడం ఉద్యోగులను అవమానించడమే, గత ప్రభుత్వం ఆమోదించి అనుమతికోసం ఎన్నికల కమిషన్ కు పంపించిన జూలై 22 నుండి రావలిసిన డి ఏ ను విడుదల చేసి ఉద్యోగులు సంతృప్తి చెందాలని మంత్రులు చెప్పడం ఉద్యోగులపట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధి ఏమిటో తెలిసిపోయిందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో పెండింగ్ లో ఉన్న డి ఎ లు తక్షణం చెల్లిస్తామని చెప్పి పదినెలల తర్వాత ఒక్కటి విడుదల చేయడం మిగిత 4 ఎప్పుడు చెల్లిస్తారో తెలిసిపోయింది, 6 నెలల లోపు పీఆర్సీ అమలు చేస్తామని చెప్పి ఆరు నెలలు పీఆర్సీ గడువు పొడగించారు కనుచూపు మేరలో పీఆర్సీ జాడ లేదు, హెల్త్ కార్డ్స్, 317, సీపీఎస్, లాంటి సమస్యల పై సబ్ కమిటీ వేసి చేతులు దులుపుకున్నారు, ఇప్పటికే 20 సబ్ కమిటీలు వివిధ సమస్యల పై ఏర్పాటు చేశారు కానీ ఒక్క సమస్యకు సంపూర్ణ పరిష్కారం లభించలేదుమార్చ్ 24 నుండి దాదాపు 6 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు వారికి రావలిసిన గ్రాట్యుటీ, ఎన్కాషమెంట్, ఇన్సూరెన్స్, జీపీఎఫ్ లాంటివి చెల్లించకుండా వేధిస్తున్నారు, పదవీవిరమణ తర్వాత ఉండే ఆర్థిక బాధల నుండి విముక్తి కలుగుతుందని ఆశించిన వేతన జీవులకు నిరాశ ఎదురై ఎప్పుడిస్తారో చెప్పకపోవడం వలన మానసిక క్షోభ కు గురవుతున్నారు,ఫీల్డ్ అసిస్టెంట్, ఆశా, అంగన్వాడీ,ఐకేపీ, కాంట్రాక్ట్, ఉద్యోగుల వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత ఇస్తామని ఎన్నికలలో వోట్ల కోసం కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఏమైందో ప్రభుత్వం స్పష్టం చేయాలి, 317 జీవో పై అసెంబ్లీ లో చర్చించి



పరిష్కారం చేస్తామని చెప్పి స్థానికత తో ముడిపడిన సమస్య అని దాటవేసే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. సమస్యలు ఉంటే ధర్నాలు నిరసనలు తెలపడం ప్రజాస్వామిక హక్కు అని ఇటీవల జాక్ తో చర్చల సందర్భంగా చెప్పిన ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ ఉద్యోగులు పనిభారం తగ్గింపు, అవసరమైన సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని అడిగినందుకు జాక్ తో చర్చలు జరుగుతున్న సమయం లోనే 166 ఉద్యోగులను సస్పెండ్ చేయడం నోటితో పొగిడి నొసటి తో వెక్కిరించిన విధంగా ప్రభుత్వము వ్యవహరించడం మార్పు కు సంకేతం, స్పెషల్ పోలీస్ ఉద్యోగుల కుటుంబాలు తమ బాధను ప్రభుత్వ దృష్టికి తెచ్చినందుకు 39 మంది ని సిస్పెండ్ చేయడం ఉద్యోగుల పట్ల ఉన్న ప్రేమ కనబడుతుంది ఇప్పటికైనా ప్రభుత్వం మేనిఫెస్టో లో చెప్పిన విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం, సస్పెండ్ అయిన ఉద్యోగులను తిరిగి విధులలో తీసుకోవాలి, ఆదాయం పెరిగింది అని ప్రభుత్వం ఒక వైపు చెబుతూనే మరోవైపు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, ఉద్యోగులు అర్థం చేసుకోవాలని ఉపదేశించడం ఉద్యోగులను మోసం చేయడమని అన్నారు.



## ఎల్కాతుర్తి కోతులనడుమ మధ్యలో అండర్ పాస్ నిర్మించాలని గ్రామ వాసుల ధర్నా

ఎల్కతుర్తి అక్టోబర్ 27 (ప్రజా మంటలు) :
ఎన్ హెచ్ 563 పై అండర్ పాస్ నిర్మించాలని ఎల్కతుర్తి మండలం కోతుల నడుమ గ్రామంలో గ్రామస్తుల ధర్నా, కోతుల నడుమ గ్రామానికి అందరు అండర్ గ్రౌండ్ లేవకపోవడం వలన ప్రజలకు అంతరాయం కలుగుతుందని మాజీ సర్పంచ్ దేవేందర్రావు రాస్తారోకో నిర్వహించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అండర్ గ్రౌండ్ నిర్మించక తప్పదని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని విన్నవించారు చిన్నగా ధర్నా చేసినందున పెద్దగా స్తంభించిన ట్రాఫిక్. దీనిని ఫలితంగా ఇంకా ఎన్నో రకాలుగా చూడవలసి వస్తుందని హెచ్చరించారు.